విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 15,సెప్టెంబరు 2024

ప్రభుత్వ మిగులు భూములను పేదలకు పంచాలి - వ్యవసాయ కార్మిక సంఘం డిమాండు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: రాష్ట్రంలోని ప్రభుత్వ మిగులు, బంజరు, గయ్యాళి భూములను రాష్ట్రంలోని పేద దళిత, గిరిజన, వ్యవసాయ కూలీలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా పంచాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ డిమాండు చేశారు.

శనివారం సిపిఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు టి. రంగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ పేదలకు న్యాయ బద్ధంగా దక్కాల్సిన హక్కుల రోజు రోజుకు దూరమవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యము వహిస్తున్నందుకు నిరసనగా వ్యవసాయ కార్మిక సంఘం ఆందోళనకు శ్రీ కారంచుడు తుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం బడా బాబులకు మరియు మల్టీనేషనల్ కంపెనీకి ఇచ్చిన భూములను అర్హులైన పేద వ్యవసాయ కార్మికులకు పంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వ్యవసాయ కూలీల కోసం తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కూలీ రేట్లు పెంచాలని ఏడాదికి 200 రోజులు పని దినాలు రోజుకు రోజుకు 700 రూపాయలు ఇవ్వాలని పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ మాట్లాడుతూ దున్నే వానికే భూమి ఇవ్వాలనే నినాదంతో భూ పోరాటంకు జాఫర్ పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలని జాఫర్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివశించే వ్యవసాయ కార్మికులకు మూడు సెంట్లల్లో పక్కా గృహాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు దళితులు, గిరిజనలు నివశించే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించే వరకు నిరంతర పోరాటాలు నిర్వహించాలని వెంకట్రావు పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి కేశవరెడ్డి మాట్లాడుతూ మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం నిధులు కోత పెడుతున్న సందర్భంగా దృష్టిలో పెట్టుకొని అక్టోబర్ రెండో తేదీ గాంధీ జయంతి సందర్భంగా అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని నార్పల మండలంప బండ్లపల్లి లో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే నాగరాజు ఉప ప్రధాన కార్యదర్శి డి పెద్దయ్య జిల్లా ఆఫీస్ బేరర్స్ బండారు శివ, శ్రీనివాసులు, సూర్యనారాయణ, చిన్న రాయుడు, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల విరాళాల సేకరణ

విశాలాంధ్ర-గుత్తి: సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో గుంతకల్ నియోజకవర్గ ఇన్చార్జి బద్రిస్వామి అధ్యక్షతన పది రోజులుగా వరద బాధితుల విరాళాల సేకరణలో భాగంగా శనివారం గుత్తి పట్టణంలో ప్రధాన రహదారుల వద్ద ఉన్న వ్యాపారవేత్తల ద్వారా దాదాపు తొమ్మిది వేల రూపాయలు విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, స్థానిక నాయకులు రమేష్ బాబు, మధు, నజీర్, పట్టణ కార్యదర్శి రాజు, మహిళ నాయకురాలు మాముదా తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు బియ్యం ప్యాకెట్ల అందజేత- సీపీఐ

విశాలాంధ్ర-శింగనమల: విజయవాడ వరద బాధితులకు 15, బియ్యం ప్యాకెట్లు, (50 కేజీలవి) పుట్లూరు సీపీఐ మండల సమితి మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి జగదీష్, సీపీఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్‌కు సీపీఐ జిల్లా కార్యాలయంలో శనివారం తమ వంతు సాయం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ పుట్లూరు మండల కార్యదర్శి డి.పెద్దయ్య మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ కే రామకృష్ణ పిలుపు మేరకు విజయవాడ వరద బాధితుల సహాయార్థం బుధవారం నుంచి పుట్లూరు మండలం సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో అరకట వేములలో 6 బియ్యం ప్యాకెట్లు, చింతకుంట-5 ప్యాకెట్లు, కడవకల్లు-4 ప్యాకెట్లు, మొత్తం 15 ప్యాకెట్లు మూడు గ్రామాలు పార్టీసభ్యులు, సానుభూతి పరులు వరద బాధితుల సహాయార్థం బియ్యాన్ని సమకూర్చారు. ఈ బియ్యం ప్యాకెట్లు జిల్లా పార్టీ కార్యాలంలో రాష్ట్ర సిపిఐ కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, జిల్లా కార్యదర్శి సి. జాఫర్, శింగనమల నియోజవర్గ కార్యదర్శి టి.నారాయణ స్వామిలకు అందించారు.
కార్యక్రమంలో సీపీఐ నాయకులు పెద్దిరాజు, పెద్దన్న, ఓబులపతి, నారాయణ, సూరి, శేషు, బాలకొండయ్య, నారాయణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న కార్యకర్తలకు సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలానికి చెందిన సామాజిక సేవా కార్యకర్తలు అయిన బెంజిమెన్ అంబేద్కర్

అవార్డుకు మండల పరిధిలోని తట్రకల్లుకు చెందిన ఎంపీ మల్లికార్జున భారత్ సేవారత్న అవార్డులకు అర్హులుగా గుర్తించి సోమల రాజు ఫౌండేషన్ వారు ఎంపిక చేశారు. ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డులు అందుకున్న బెంజిమెన్,మల్లికార్జునలను ఫౌండేషన్ చైర్మన్ శివ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అవార్డులు అందుకున్న వారు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని చైర్మన్ కొనియాడారు. కార్యక్రమంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి శివ నాగేశ్వర రావు,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

విశాలాంధ్ర-పామిడి: ఫారిన్‌బాడీ సమస్యతో ఐదేళ్లుగా బాధపడుతున్న నందకిషోర్ శస్త్ర చికిత్స జరిగిందని నిపుణులు డా.కమలాధర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యాధికారి శివ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో హెడ్ నర్సు శివకుమారి, థియేటర్ అసిస్టెంట్ అంజినప్ప, కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో సిఆర్ఎం ఎక్రే మిషన్ సహాయంతో చేయవలసిన ఖరీదైన శస్త్రచికిత్సను తనదైన శైలిలో ఫారిన్ బాడీని తొలగించామని తెలిపారు.దీంతో బాలుడు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

అనారోగ్యంతో టీడీపీ సీనియర్ నాయకుడు మృతి

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని నాగులగుడ్డం తాండకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నాగుల నాయక్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. నాగులు నాయక్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రగాఢసానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, రంగస్వామి, శీనా నాయక్, రమేష్ నాయక్, గోపాల్ నాయక్, నరసింహ నాయక్, రామ చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జి

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లాజడ్జి జి.శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జడ్జి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ముఖ్య అతిథులుగా పాల్గొని కేసుల రాజీ ప్రాధాన్యత వివరించారు. ఈకార్యక్రమంలో 4వ అదనపు జిల్లా జడ్జి సునిత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్, పోలీసు శాఖ లీగల్ అడ్వయిజర్ విష్ణువర్ధన్ రెడ్డి, న్యాయమూర్తులు, పోలీసులు, మున్సిపల్, పంచాయతీ అధికారులు, కెనర, ఎస్బీఐలతో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఇన్సురెన్స్ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుశాఖ అండగా ఉంటుంది... ధైర్యంగా ఉండండి

విశాలాంధ్ర-అనంతపురం: పోలీసు శాఖ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని జిల్లాఎస్పీ పి.జగదీష్ మృతి చెందిన ఏ.ఆర్.కానిస్టేబుల్ కుటుంబానికి భరోసా కల్పించారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో విధుల్లో ఉన్న అనంతపురం జిల్లా ఏ.ఆర్. కానిస్టేబుల్ చంద్రనాయక్ (ఏ.ఆర్.పీసీ 3570) గుండె నొప్పితో చనిపోయారు. ఈయన మృతదేహాన్ని అనంతపురం తీసుకొచ్చారు. స్థానిక వీర నారమ్మ దేవాలయం సమీపంలోని ఇంటివద్ద సందర్శనార్థం ఉంచారు. చంద్రనాయక్ మృతదేహాన్ని జిల్లా ఎస్పీ సందర్శించారు. పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుడి భార్య అరుణ, కూతుళ్ల అంజలి, నందినిలను ఎస్పీ పరామర్శించారు.బాధిత కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనకు అందాల్సిన సాధారణ బెన్ఫిట్స్‌తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు నిన్న హెూం శాఖా మంత్రి అనిత ప్రకటించిన విషయం తెలిసిందే. అన్ని బెన్ఫిట్స్ సకాలంలో అందజేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ తో పాటు అనంత రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ మధు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, గాండ్ల హరినాథ్, ఏఆర్ ఎస్ఐలు, బ్యాచిమేట్లు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఎల్.బి.నగర్‌లో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ,మలేరియా వ్యాధులపై అవగాహన కల్పిస్తూ శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని వైద్య సిబ్బంది ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ జ్వరాలు దోమకాటు ద్వారా వస్తాయని, దోమలు పుట్టకుండా కట్టడి చేయడం ప్రధాన కర్తవ్యమన్నారు. దోమలు పుట్టకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రై డే పాటించాలని,రాత్రి వేళల్లో దోమ తెరలు వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఎచ్ఈవో శివప్రసాద్, సూపర్వైజర్ ఉమాదేవి,ఎంఎల్ఎచ్‌పి అలివేలు, గౌతమి, ఆరోగ్య కార్యకర్తలు నాగరత్నమ్మ, ఎర్రమ్మ, వెంకటరమణ, ఆశలు, అంగన్వాడీ టీచర్లు, ఫార్మసీస్టు ఆర్థర బాబు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా అధ్యక్షుడిని కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-డీ.హిరేహాల్: మండలం మండలంలోని వైసీపీ నాయకులు శనివారం అనంతపురంలోని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట రామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలతో శాలువాలు కప్పి గౌరవించారు. కార్యక్రమంలో మండల నాయకులు తొండే వెంకటేష్, కరిడి మల్లికార్జున, వన్నూరు స్వామి, సింగాడి మంజునాథ్, మారేశ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం ఎక్కడ...!

విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్: సీపీఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. సీపీఐ రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులను దృష్టిలో పెట్టుకొని జాతీయ విపత్తుగా ప్రకటించి ప్రజలను ఆదుకోవాలి సీపీఐ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఘోరంగా వరద విపత్తు సంభవించి, రెండు వారాలైనప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం ఇప్పటి వరకు కూడా ఆర్థిక సహాయం అందించకపోవడం, కనీస స్పందన కూడా లేకపోవడంతో వరద బాధితులు రాష్ట్ర ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రాథమిక నష్టం అంచనా వేసి కేంద్రానికి నివేదిక పంపించినప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం బాధాకరన్నారు. వరద బాధితులు నరకయాతన అనుభవిస్తూ ఉన్నారు. ప్రకృతి వైపరీత్యాల్లో రాష్ట్రాన్ని ఆదుకొని సహాయం చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే.ఓపక్క ప్రకృతి వైపరీత్యం పాలకుల వైఫల్యం కూడా ఇందులో స్పష్టంగా కనిపిస్తుంది. ఒకే రోజు అత్యధిక వర్షపాతంతో భుడ మేరుకు వరదలు వచ్చాయని, ప్రభుత్వం చెబుతున్న మాట నిజమే అయినప్పటికీ కృష్ణా నదికి 11.5 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావడం అసాధారణమేనని, ఇదికచ్చితంగా ప్రకృతి వైపరీత్యాలు అయితే పాలకులు ప్రభుత్వాలు వైఫల్యాలు దీనికి తోడు అయ్యాయన్నారు.రాష్ట్రప్రభుత్వం తమవంతు సాయం చేస్తున్న ప్పటికీ కేంద్ర ప్రభుత్వం పరిహారం చెల్లించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఎన్నడూ లేని విధంగా బుడమేరు వరదలతో విజయవాడను ముంచెత్తడంతో ఎంతోమంది నిరాశ్రయులయ్యారన్నారు. కేంద్రంజాతీయ విపత్తుగా ప్రకటించి,రక్షణ కల్పిస్తూ తక్షణ సాయం అందించాని సీపీఐగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.
ఈ సమావేశంలో సీపీఐ నాయకులు తిప్పేస్వామి, నరసింహులు, దుర్గన్న, అంజి, సుదీప్, గణేష్, శీనా, కోట్రెష్ తదితరులు పాల్గొన్నారు.

చాబాలలో విద్యుత్ దీపాలు ఏర్పాటు సర్పంచు మల్లెల జగదీష్

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని చాబాల గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచు మల్లెల జగదీష్ ఆధ్వర్యంలో నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా సర్పంచు జగదీష్ మాట్లాడుతూ.. గ్రామంలో ఇటీవలె కురిసిన వర్షాలకు కొన్ని వీధి విద్యుత్ దీపాలు మరమ్మతులకు గురవడంతో గ్రామపంచాయతీలో ప్రజలు రాత్రి సమయంలో వెలుతురు లేక ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా మరమ్మతులకు గురైన వాటి స్థానంలో శనివారం నూతన వీధి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన తప్పనిసరి-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి శనివారం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలుపరిచే గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం(పి సి పి ఎన్ డి టి యాక్ట్)అమలుకు సంబంధించి జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.
ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీసీపీ ఎన్‌డీటీ యాక్ట్ ప్రకారం జిల్లాలో ఉన్నటువంటి ప్రతి స్కాన్ సెంటర్ యాక్ట్ ప్రకారం నిర్వహించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా స్కాన్ సెంటర్స్ నందు సెక్స్ డిటెక్షన్ జరగకుండా చూడాలన్నారు. స్కాన్ సెంటర్స్ లో పనిచేసే డాక్టర్స్ కు మరియు ఇతర సిబ్బందికి పీసీపీ ఎన్‌డీటీ యాక్ట్‌కు సంబంధించి పూర్తి అవగాహన కలిగి ఉండేలా చూడాలన్నారు. అంతే కాకుండా కేజీబీవీ, గురుకుల బాలికల పాఠశాలల్లో, డిఎం హెచ్‌వో, ఐసీడీఎస్, ఎన్జీవోలతో కలిసి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ వీపీటీని తయారు చేసి ప్రతిబాలికల పాఠశాలల్లో అవగాహన కల్పించే విధంగా ప్రణాళిక తయారు చేసి అమలు ఏ విధంగా చూడాలన్నారు. అలాగే సిబ్బందికి మరీ ఉపాధ్యాయులు కూడా అవగాహన కల్పించాలన్నారు. గర్భస్థలింగం చట్టం యొక్క పరిధిని అనంతపురం జిల్లా నందు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు, హెూర్డింగులు రైల్వే స్టేషన్స్, బస్టాండ్లు, సినిమా హాల్స్, మొదలగు పబ్లిక్ ప్రాంతాల్లో ఈ చట్టంపైన అవగాహన కలిగించాలన్నారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై తగిన చట్టగపరమైన చర్యలు ఉంటాయని తెలియజేయాలన్నారు. రాజ్యలక్ష్మి స్పెషల్ జడ్జి పోక్సో, ఫోక్స కేజీబీవీ మరియు హై స్కూల్స్ నందు తప్పనిసరిగా ప్రతి విద్యార్థికి గర్భస్థ పిండ లింగ నిషేధిత చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. ఆడైనా మగైనా ఒకటే అను విషయాన్ని ప్రజలందరూ కూడాఅవగాహన కల్పించాలన్నారు.
గర్భిణీ స్త్రీలకు స్కాన్ మిషన్స్ ద్వారా కడుపులో పెరుగుతున్న బిడ్డ యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడాని తప్పా కడుపులో పెరుగుతున్నది ఆడ మగ అని తెలుసుకోవడానికి కాదని అవగాహన కల్పించాలన్నారు. ఏ స్కానింగ్ సెంటర్లో అయినా సెక్స్ డిటెక్షన్ జరిగినట్లు నిర్ధారణ అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేయాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈ బి దేవి, ఆర్డిటి సంస్థ హెల్త్ డైరెక్టర్ డా.దుర్గేశ్, హెచ్‌ఓడి స్త్రీ వ్యాధి నిపుణులు డా.శంషాద్ బేగం, డా.పార్వతి, అనంత పట్టణ డివిజనల్ పోలీస్ అధికారి అలాగే రెడ్స్ సంస్థ డైరెక్టర్ భానుజ ,మాస్ మీడియా అధికారి త్యాగరాజు , గంగాధర్ వేణుగోపాల్ ,లీగల్ అడ్వైజర్ ఆషారాణి, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుకుంటే చలానలు కడతాం

అంతా మా ఇష్టం అంటున్న ఇసుకసురులు ఎన్నిసార్లు సీజ్ చేసినా వినని అక్రమార్కులు

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని పోతురాజు కాలువ వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న పెరవలికి చెందిన మారుతి నాయుడు టిప్పర్‌ను శనివారం సీఐ కౌలుట్లయ్య పట్టుకొని స్టేషన్ కు తరలించారు.అక్రమఇసుక తరలిస్తున్న టిప్పర్‌కు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారం రావడంతో టిప్పర్ ను పట్టుకున్నామని సీఐ కౌలుట్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ ఇసుకను తరలించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, నిబంధనలకు విరుద్ధంగా అక్రమరవాణా చేస్తే వారి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. తరలించే వాహనాలను సీజ్ చేసి అపరాధ రుసుం చెల్లించి షర మామూలుగానే తరలించే వ్యక్తులు, టిప్పర్లు, ట్రాక్టర్లపై తీవ్ర కఠిన చర్యలు ఉంటాయన్నారు.

జాతీయ నులిపురుగుల నివారణ గోడపత్రిక విడుదల

విశాలాంధ్ర-ఉరవకొండ : రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య సిబ్బంది గోడపత్రిక విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల17 న అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, కళాశాలల్లో 19 ఏళ్లలోపు వారందరికీ నులిపురుగుల నివారణకు అల్బెండోజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమపిల్లలకు ఈ మాత్రలు ఇప్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా పరిధిలో 4,938 పిల్లలకు అల్బెన్డజోల్ మాత్రలు ఇవ్వ నున్నట్టు తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణతో ఆరోగ్యం

విశాలాంధ్ర-శెట్టూరు: నులిపురుగుల నివారణతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఇంచార్జ్ ఎంపీడీవో రఘురామారావు, డా. తరుణ్ సాయిలు పేర్కొన్నారు. ఈనెల 17 న నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 19 ఏళ్లలోపు వారిలో నులిపురుగులు వ్యాప్తి అధికంగా ఉంటుందన్నారు. దీంతో రక్తహీనత ఏర్పడి ఎదుగుదల లోపించడంతో పాటు కడుపునొప్పి వస్తుందన్నారు. అల్బెండ జోల్ మాత్రలను చప్పరించి మింగుటం ద్వారా నులి పురుగులు చనిపోతాయున్నారు. రక్తహీనత నుంచి కోలుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడి కేంద్రాల్లో ఈమాత్రలు వేస్తారని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్, సిహెచ్‌వో శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం



విశాలాంధ్ర-ఉరవకొండ: మండల పరిధిలోని పెన్నాహెూబిలం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శ్రీవారి పల్లకోత్సవం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్ కుమార్, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మిట్స్ విద్యార్థులకు ఏఐసీటీఈ మెరిట్ స్కాలర్‌షిప్



విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ కళాశాలలో బి.టెక్ చదువుతున్న 117 మంది విద్యార్థినిలకు ఏఐసీటీఈ మెరిట్ స్కాలర్‌షిప్‌లు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.యువరాజ్ అన్నారు.చదువుకోవాలనే ఆలోచన, తెలివితేటలు ఉండి ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరమవుతున్న అమ్మాయిలకు ఏఐసీటీఈ స్కాలర్‌షిప్ పేరిట భరోసా కల్పిస్తోందని, ఆర్థికంగా అండగా నిలవడానికి అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) న్యూఢిల్లీ ఇంజినీరింగ్ చదువుతున్న అమ్మాయిల ప్రగతి పేరుతో స్కాలర్‌షిప్‌లు ఏర్పాటు చేసిందన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున అందించినట్లు అన్నారు. స్కాలర్‌షిప్‌లు అందుకున్న విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డా.విజయ భాస్కర్ చౌదరి, మరి మెరిట్‌యు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి, ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్ డా.కమల్‌బాషు, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డా.సమీనా, మౌలాలి అభినందనలు తెలిపారు.

వరద బాధితులకు ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య చేయూత

విశాలాంధ్ర-అనంతపురం: ఇటీవల కృష్ణ గోదావరి ప్రాంతాల జిల్లాల్లో పెను తుఫాను సంభవించడంతో సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా సీపీఐ నాయకులు విరాళాలు సేకరించి అందజేయడం జరుగుతోంది. అందులో భాగంగా శనివారం ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు లింగమయ్య ఆధ్వర్యంలో శనివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, జిల్లా కార్యదర్శి సి.జాఫర్‌లకు దుస్తులు, బెడ్ షీట్లు, చిన్నపిల్లల దుస్తులు వస్త్ర దుకాణాల యజమానులతో సేకరించి సీపీఐ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం కొన్ని రోజులుగా సీపీఐ తరఫున నాయకులు,కార్యకర్తలు విరాళాలు సేకరించి అందజేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి టి.నారాయణస్వామి, గొర్లు మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య, చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు నాగప్ప, నగర అధ్యక్షులు భూషణ, ఐలమ్మ కాలనీ కార్యదర్శి నాగరాజు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఆత్మకూరు: విజయవాడ వరద బాధితుల సహాయార్థం అనంత రూరల్, ఆత్మకూరు మండలాల నుంచి సేకరించిన రు.30 వేల నిధిని సీపీఐ నాయకులు సమత గ్రామ్ దగ్గర సీపీఐ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జునకి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి పి. రామకృష్ణ సహాయ కార్యదర్శి జి.శ్రీకాంత్, ఆత్మకూరు మండల కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ, రూరల్ మండల సహాయ కార్యదర్శి నరేష్, రైతు సంఘం ఆత్మకూరు మండల కార్యదర్శి బి. రామాంజనేయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: మండల పరిధిలోని చిన్న ముష్టిరీరులో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ హెల్త్ సెంటర్‌ను ధ్వంసం చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి అన్నారు. రెండు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలోనిహెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రం వద్ద ఉన్న శిలాఫలకాలు ప్రభుత్వ భవనాలకు ఉన్న తలుపులను ధ్వంసం చేయడంతో పాటు కార్యాలయంలోని ఫ్యాన్లు,విద్యుత్ సామగ్రిని దొంగలించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శనివారం ధ్వంసమైన కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే ఈ సంఘటనకు పాల్పడ్డారని ప్రభుత్వ కార్యాలయాలను ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్యన్నారు. గ్రామంలోని ప్రజలకు కనీస సౌకర్యాలు అందకుండా చేయాలన్న ఉద్దేశంతోనే ఇలాంటి సంఘటనలకు పాల్పడ్డారని ఆరోపించారు. వజ్రకరూరు మండలం కమలపాడులోనూ మాజీ సర్పంచు యోగానందుకు చెందిన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు తగలబెట్టారన్నారు. ఉరవకొండ మండలం మోపిడి సర్పంచుకు చెందిన విలువైన చెట్లు నరికి వేశారని ఈసంఘటనలన్నీ కూడా కావాలని కొందరు వ్యక్తులు చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలు అదుపు తప్పుతున్నప్పటికీ పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఆరోపించారు. ఈ సంఘటనలకు బాధ్యులైన వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.
ఉరవకొండ నియోజకవర్గంలో జరుగుతున్న సంఘటనలు జిల్లా ఎస్పీ దృష్టికి కూడా తాను తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ నర్సింలు,మాజీ ఎంపీపీ ఎర్రి స్వామి, పార్టీ సీనియర్ నాయకులు సుంకన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి దందా

విశాలాంధ్ర-డీ.హీరేహాళ్: మండలంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీని పోలీసులు మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు శనివారం లారీలు పట్టుకుని విజిలెన్స్ అధికారులకు అప్పగిస్తున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

కళ్ళున్న కబోదిగా అవలంబిస్తున్న చేనేత జౌళి శాఖ మంత్రి

18న ఆర్డీవో కార్యాలయం..25న జేఆర్ ఫ్యాక్టరీ ఎదుట ధర్నా

సీపీఐ నియోజకవర్గ మధు

విశాలాంధ్ర-ధర్మవరం: చేనేత పరిశ్రమను కాపాడాలని, కళ్లున్న కబోదిగా అవలంబిస్తున్న చేనేత జౌళీ శాఖ మంత్రి సవిత తీరు మారాలని, ఇందుకు నిరసనగా చేనేత పరిశ్రమను కాపాడుకునేందుకు, చేనేత కార్మికుల జీవన విధానం మరింత మెరుగుపడేందుకు ఈనెల 18వ తేదీన ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నాను, అదేవిధంగా ఈనెల 25న నాగులూరు లోని జేఆర్ ఫ్యాక్టరీ వద్ద ధర్నాను నిర్వహిస్తున్నట్లు ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధవస్వామి, ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక చలపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవిందు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బ్రహ్మంగారి గుడిలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ అధ్యక్షతన జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ చేనేత 11 రకాల రిజర్వేషన్ల నిబంధనలకు విరుద్ధంగా ప్యూర్ చీరలు తయారు చేస్తూ, చేనేత పరిశ్రమనే చిన్నాభిన్నం చేస్తున్నా రని మండిపడ్డారు. ధర్మవరం చేనేత పరిశ్రమకు నేనే రారాజుగా వెలుగొందాలనుకుని జెట్లూమ్స్ ఏర్పాటు చేసి, దిగువ మధ్యతరగతి నేతన్నల కళ్ళు పొడిచి పొట్ట కొడుతున్నారు అని తెలిపారు. జే ఆర్ ఫ్యాక్టరీ యజమాని జింక రామాంజనేయులు నిర్వాకం వల్ల పనులు లేక, ఉన్న గిట్టుబాటు లేక బలవన్మరణానికి పాల్పడే పరిస్థితి చేనేత పరిశ్రమలో ఏర్పడుతోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. పవర్ లూమ్స్ దాటికి తట్టుకోలేక ధర్మవరం చేనేత పరిశ్రమ కకావికలమై పోతుందనడం లో ఎటువంటి సందేహం లేదు అని తెలిపారు.భారీ ఎత్తున సబ్సిడీపై పరిశ్రమను ఏర్పాటు చేసి, దాదాపు 200 పైగా జెట్లూమ్స్ ఏర్పాటు చేసుకొని, ఒక్కొక్క లూ మ్స్ నుంచి రోజుకు 3 నుంచి 4 చీరలు తయారు చేస్తూ, అలా 200 ల్యూమ్స్ ద్వారా రోజుకు 600 నుంచి 800 ప్యూర్ టు ప్యూర్ చీరలు తయారు చేస్తూ అక్రమార్జనకు వడిగట్టే పరిస్థితి ఏర్పడుతోంది అని తెలిపారు. తద్వారా నెలకు కోట్లాది రూపాయలు నిబంధన విరుద్ధంగా ఆర్జిస్తూ, పరిశ్రమ మనుగడకే ప్రశ్నార్థకంగా మారింది అన్నారు. విచారణ నిమిత్తం వచ్చే ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆ ఫ్యాక్టరీ లోకి ప్రవేశించగానే కళ్ళు మూసుకుపోతాయో.. ఏమో.. తెలియదు కానీ అంతా సవ్యంగా నడుస్తోందని క్లీన్ చిట్ ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ క్లీన్ చిట్ వెనక భారీ ఎత్తున ముడుపులు కూడా అందినట్లు సమాచారం ఉన్నట్లు తెలుస్తోందని తెలిపారు. ఇప్పటికైనా హ్యాండ్లూమ్ అధికారులు, మంత్రి సవిత, ప్రభుత్వము స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, సిఐటియు నియోజకవర్గ కార్యదర్శి ఆది, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకటస్వామి, శ్రీనివాసులు, ఏఐటీయూసీ నాయకులు రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్, పి ఎస్ యు జిల్లా అధ్యక్షులు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల చేయూతనిచ్చిన మహిళ

విశాలాంధ్ర-పుట్టపర్తి : వరద బాధితులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే పల్లె సింధూరల పిలుపు మేరకు స్పందించి పుట్టపర్తి మున్సిపాలిటీలోని కర్ణాటక నాగేపల్లికి చెందిన ఓసామాన్య మహిళ పెద్దన్న గారి ఈశ్వరమ్మ నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ్ రెడ్డికి రూ.50 వేలు చెక్‌ను ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు. పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి కి సంబంధిత నగదు చెక్ ను అందజేశారు.ఎమ్మెల్యే పల్లె సింధూర పిలుపు మేరకు విజయవాడ వరద బాధితులను ఆదుకోవాలని ఆలోచనతో తన చిన్న సాయాన్ని మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డికి 50 వేల రూపాయల నగదు చెక్కును అందించినట్లు ఈశ్వరమ్మ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డా.పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, వరద బాధితులను ఆదుకోవాలని మానవత్వంతో ప్రతి ఒక్కరు ఎంతో కొంత సాయాన్ని వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందించడం అభినందించదగ్గ విషయం అన్నారు.

నియోజకవర్గంలోని ప్రతిఒక్కరూ స్పందించి పెద్దఎత్తున వరద బాధితులను ఆదుకునేందుకు ఉదారంగా ముందుకొచ్చి తమ వంతు సాయాన్ని అందించాలని మాజీ మంత్రి పిలుపు నిచ్చారు. ఇక మూడు రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రత్యేకంగా కలసి సీఎం సహాయ నిధికి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు అందించిన విరాళాలను అందజేస్తామని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. దీంతో పాటు 1000 క్వింటాళ్ల బియ్యం, సరుకులు, దుస్తులు, నగదు చెక్కును అందజేస్తామని తెలిపారు.

ఓబీసీలో చేర్చాలని కేంద్ర మంత్రికి వినతి

విశాలాంధ్ర-రొళ్ల: ఎమ్మెల్యే ఎమ్మెస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాస్‌మూర్తి,రాష్ట్ర కుంచిటి, ఒక్కలి సాధికార సమితి అధ్యక్షులు పాండురంగప్ప,అగళి జెడ్పిటిసి ఉమేష్, టీడీపీ మండల అధ్యక్షుడు దాసిరెడ్డి టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి బి.యస్ గురుమూర్తి శనివారం కర్ణాటక రాష్ట్రం బెంగళూరు పట్టణంలోని శేషాద్రిపురంలోని జె.డి.ఎస్. పార్టీ కార్యాలయంలో ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి కుమార్ స్వామి,మాజీ ప్రధాని హెచ్.డి దేవేగౌడ్‌లను కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల కుంచిటీగ ఒక్కలిగ సోదరులను వీరశైవ లింగాయత్ కులస్తులను ఓబీసీలో చేర్చాలని,వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని మడకశిర నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తమ డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మురళి స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ యోగానంద్, క్లస్టర్ ఇంచార్జ్ హెరాట్టే బెట్ట భరత్,కోఆర్డినేటర్ రామకృష్ణ, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి జి.కె ఈరన్న,టీడీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసప్ప, పాళ్యం నాగరాజు, గుడ్డగురికి మారుతి, రవికుమార్, మీసేవ వెంకటేష్ లు పాల్గొన్నారు.

జాతీయ అవార్డు అందుకున్న డా.సత్యనిర్ధారన్

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక రెడ్ క్రాస్ శాశ్వత సభ్యుడు, సాహితీవేత్త, సంఘ సం స్కర్త డా.సత్య నిర్ధారన్ మదర్ థెరిసా పుర స్కార అవార్డును పొందారు. ఈ సందర్భంగా బెంగళూరులోని సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా డా. సత్య నిర్ధారణకు ఈఅవార్డును సోమరాజు ఫౌండేషన్ డైరెక్టర్ బాలరాజు చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. అనంతరం డా.సత్య నిర్ధారణ మాట్లాడుతూ వృద్ధుల సామాజిక ఆరోగ్య రంగంలో, ఎన్జీవోస్ ద్వారా విశేష మైన కృషి చేసినందుకు ప్రశంసా పత్రంతో తనను ఘనంగా సత్కరించడం జీవితంలో మరుపురాని రోజని తెలిపారు. దేశమంతటా వృద్ధుల ఆరోగ్య సేవలు విస్తరించడానికి ప్రాణాలిక కరపత్రాలు ముఖ్య అతిథుల చేతులమీదుగా ఆవిష్కరించామన్నారు. ఈ ప్రణాళికలను తానే రూపొందించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సీనియర్, జూనియర్ సభ్యులు, అధికార, అణాధికార, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, పట్టణ తెలిపారు.

జాతీయ మెగా లోక్ అదాలత్‌తో ఇచ్చే తీర్పే తుది తీర్పు

విశాలాంధ్ర-ధర్మవరం: జాతీయ మెగా లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పే తుది తీర్పు అవుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి తెలిపారు. ఈసందర్భంగా పట్టణంలోని ధర్మవరం కోర్టులో జాతీయ మెగా లోక్‌అదాలత్ జడ్జి ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం జడ్జి గీతావాణి మాట్లాడుతూ సాయంత్రం వరకు జరిగిందన్నారు. ఈ జాతీయ మెగాలోక్ అదాలత్‌తో కోర్టు పరిధిలోని 155 కేసులు పరిష్కారం కావడం జరిగిందని తెలిపారు. రాజీకి కాబడే కేసులు మాత్రమే లోకదాలతో నిర్వహించారు. కక్షిదారులు, న్యాయవాదులు, పోలీసులు సమన్వయంతో విజయవంతం చేయడం పట్ల వారు కృతజ్ఞతలను తెలిపారు. మొత్తం పరిష్కరించబడిన 155 కేసుల్లో భార్యాభర్తలను కలిపిన కేసులు-2, బ్యాంకు రుణాలు 31 (రూ.9,63,500), గొడవ కేసులు 41, భరణం కేసులు 2 (రూ.4,70,000), చెక్‌బౌన్స్ కేసు-రూ.1.50లక్షలు, ప్రామిసరీనోటు కేసు -రూ.1.50లక్షలు, భూమి తగాదా కేసు రూ.5 లక్షలు, ఈ పీ కేసు-రూ.50 వేలు, ఇసుక రవాణా కేసులు-23 రూ.5.50లక్షలు, పెట్టి కేసులు 52 రూ.8.25లక్షలు ఉన్నాయి.

జాతీయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-ఓడిసిరూరల్:కమ్మవారిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు కట్టుబడి గౌస్‌లాజం జాతీయ అవార్డుకు ఎంపికై శనివారం తిరుపతిలో అవార్డును అందుకున్నారు.ఈసందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ 2024 జాతీయ అవార్డు తనకు రావడానికి విద్యాబోధన, సా హిత్య,సాంస్కృతిక, సామాజిక సేవా రంగాల్లో విశిష్టమైన కృషి చేశానని, అందుకు గుర్తింపుగా ఈఅవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జాతీయస్థాయి అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడికి మండల విద్యాశాఖ అధికారులు సురేష్‌బాబు రమణ పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు ఆయనకు అభినందనలు తెలిపారు.

బిక్షాటన పిల్లలను బాలసదన్ పంపిన అంగన్వాడీలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ రైల్వే ట్రాక్ దగ్గర భిక్షాటన చేస్తున్న వెంకటేష్ కుటుంబం నలుగురు ఆడపిల్లలు..అబ్బాయి ఇంత మందితో ఉండడానికి ఇల్లు..తినడానికి తిండిలేక పిల్లల్ని చదివించకుండా భిక్షాటన చేస్తున్న కుటుంబాన్ని సీడీపీవో డా.శాంత లక్ష్మి చొరవ తీసుకొని వారిని ఒప్పించి బాలల సంరక్షణ సమితి దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాలతో హిందూపురం బాలసాధనకు పిల్లలను చేర్పించారు.తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు మంచి పునాది పడుతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సహకరించిన సీడీపీవో,సూపర్వైజర్ ఎర్రమ్మకు అంగన్వాడీ టీచర్స్ చంద్రకళ, కృష్ణవేణి, డీసీపీవో మహేష్, ఐసీపీఎస్ నాగలక్ష్మి, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ కి సభ్యులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

లోక్ ఆదాలత్‌లో కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ కోర్ట్ ఆవరణ నందు జాతీయ లోక్ అదాలత్ ఎం శ్రీధర్, ఇంచార్జ్ సీనియర్ సివిల్ జడ్జ్ హిందూపూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ముజీబ్ పసపల సయ్యద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి సహకారంతో కార్యక్రమం నిర్వహించారు.అందులోభాగంగా 144 కేసులు పరిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, బ్యాంకు మేనేజర్లు, బ్యాంకు ఉద్యోగులు, కక్షిదారులు పాల్గొన్నారు.

తండ్రి చివరి చూపుకు సహకరించిన నేతలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్కార్ట్ డ్యూటీ నిమిత్తం శుక్రవారం వెళ్లిన ఏఆర్ కానిస్టేబుల్ చంద్రనాయక్ గుండెపోటుతో మృతిచెందారు. తన కుమార్తె ఉన్నత చదువుల కోసం గుజరాత్‌లో చదువుతుండగా, తన తండ్రి అకాల మరణం వార్త విన్న వెంబటే, హుటాహుటిన గుజరాత్ నుంచి బయలుదేరి రావడానికి ఇబ్బందులు పడుతుండగా, విషయం తెలుసుకున్న హిందూపురం పార్లమెంటరీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ హేమలతాబాయి, తను వంతు విషయాన్ని మంత్రుల ఎంపి బాలయోగి, హరీష్, ఎంపి దృష్టికి తీసుకెళ్లి హుటాహుటిన వాయు రవాణా సౌకర్యాలు కల్పించిన, హేమలతాబాయ్, కి కుమార్తె పలువురు అభినందనలు తెలిపారు.

ప్రమాద రహిత రాష్ట్రంగా చేసేందుకు గట్టి చర్యలు చేపడతాం

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రమాదరహిత రాష్ట్రంగా మార్చేందుకు తప్పనిసరిగా గట్టి చర్యలు చేపడతామని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రజలకు తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా బంగారు పాలెం మండలం మొగలిఘాట్ లో జరిగిన సంఘటన చాలా బాధాకరమని ఏడుగురు మృతి చెందడం.. 33 మందికి గాయపడడంపై వారు స్పందిస్తూ ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయలు, క్షతగాత్రులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసి కుటుంబాలను భవిష్యత్తులో కూడా ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గంలో అధికంగా ప్రమాదాలు జరిగే చోటును గుర్తించి ఒక ప్రత్యేకమైన చర్యల ద్వారా ప్రమాదాలు జరగకుండా చూస్తామని తెలిపారు. నేడు ఆర్టీసీ ఎంతో కుదేలుకు గురైందని, గత వైసీపీ ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేసిన కార్మికులు ఉద్యోగుల సమస్యలు ఎప్పుడూ కూడా తీర్చలేకపోయారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 1400 బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని ప్రస్తుతం 600 బస్సులు నడుపుతున్నామని, మిగిలినవి త్వరలో నడుపుతామని తెలిపారు. అంతేకాకుండా అతి త్వరలో ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సంస్థ ద్వారా నడపడం జరుగుతుందని, చేతివృత్తులు తదితర వృత్తుల వారికి ఉపాధి కల్పన కల్పిస్తామని, ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న అన్న క్యాంటీన్‌లను ఇప్పటికే 100 కేంద్రాల్లో ప్రారంభించామని, మరికొన్ని కేంద్రాలను కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మతిస్థిమితం లేకుండా ఎన్డీఏ ప్రభుత్వంపై బురద చల్లడం ఇకనైనా మానుకోవాలని. ఐదేళ్లలో చేయని ప్రజా సమస్యల పరిష్కారాన్ని మూడు నెలలలో ఇప్పటికే పెన్షన్ రూపంలో మాట నిలబెట్టుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అతి త్వరలో రాష్ట్రంలోని మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సర్వీసును తప్పకుండా ప్రవేశపెడతామని తెలిపారు. తదుపరి విజయవాడలో ఇటీవల వరదలతో దాదాపు 3 లక్షల మంది ఆశ్రయము లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, వారికి ప్రభుత్వం కూడా అహర్నిశలు కృషి చేస్తూ ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ,ఉన్నతాధికారులు కూడా కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలలో తాము ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను తప్పకుండా పరిష్కరించి అమలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

కియా రాకతోనే రైతుల ఆర్థిక పురోభివృద్ధి

విశాలాంధ్ర-పెనుకొండ: కియా కంపెనీ రాకతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి అవకాశాలు వచ్చాయని మంత్రి సవిత తెలిపారు. దుద్దెబండ పంచాయతీ పరిధిలోని కీయా కంపెనీ నుండి సీఎస్ఆర్ నిధులతో అంగన్వాడి భవన నిర్మానానికి శనివారం మంత్రి సవిత భూమి పూజ చేశారు. అనంతరం అంగన్వాడిశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గర్భిణీలకు సామూహిక సీమంతం కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కృషితో కీయా ప్రతి నిధు లతో సంప్రదింపులు జరిపి కియా కంపెనీ పెనుకొండ తీసుకొచ్చారని వాటి ద్వారా వేలాదిమందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి పొందగలుగుతున్నారన్నారు. భూమి విలువ పెరగడానికి కారణం చంద్రబాబేనని మంత్రి తెలిపారు. అనంతరం రిజర్వాయర్ నుండి గొల్లపల్లి గ్రామం వరకు 1 కోటి 60 లక్షలతో జరుగుతున్న సిసి రోడ్ అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి అనంతరం జీడిపల్లి రిజర్వాయర్ నుంచి గొల్లపల్లి రిజర్వాయర్‌కు నీరు వస్తుండడంతో జలహారతి ఇచ్చారు. రైతు పొలాలను స్ప్రింక్లర్ ద్వారా వేరుశనగ పండిస్తున్న రైతు చంద్రశేఖర్ పొలాన్ని సందర్శించారు .ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు హెల్త్ ప్రీమియం చెల్లించిన మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గం జర్నలిస్టులకు హెల్త్ స్కీం ప్రీమియం నగదును రాష్ట్ర బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి సవిత చెల్లించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 45 మందికి రూ.52 వేలు నగదును ఒక్కో జర్నలిస్టుకు రూ.1,250 లు నగదును బ్యాంకు ద్వారా చెల్లించి వారికి శనివారం తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయం నందు జర్నలిస్టుల సమక్షంలో వారికి డిడిలను అందజేశారు. మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం వారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వము కట్టుబడి ఉందని కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ జర్నలిస్టులకు అండగా ఉంటుందని, వచ్చే ఎన్నికలలో జర్నలిస్టులకు అండగా ఉంటానని హామీ ఇచ్చానని మాట నిలబెట్టుకోవడం జర్నలిస్టులను కాపాడుకోవడం తమ యొక్క బాధ్యత అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

కల్లూరులో పంచాయితీ నిధులు స్వాహా..!

పంచాయితీ కార్యదర్శికే శఠగోపం
ఉన్నతాధికారులకు ఫిర్యాదు
లబోదిబోమంటున్న నాయనిపల్లి సర్పంచు

విశాలాంధ్ర-లేపాక్షి: గ్రామీణ ప్రాంతాల్లో కనీస అవసరాలను అందించి అభివృద్ధి చేయాల్సిన ప్రజాప్రతినిధి ఎలాంటి పనులు చేయకుండా కనీసం పారిశుధ్య పనులు కూడా నిర్వహించకుండా గుట్టుచప్పుడు కాకుండా పంచాయితీ నిధులను స్వాహా చేసిన సంఘటన మండల పరిధిలోని కల్లూరు పంచాయితీలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ నిధులు స్వాహా అయినట్లు ఆ పంచాయితీ కార్యదర్శి ఉన్నతాధికారికి రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. మండలంలోని కల్లూరు పంచాయితీ పరిధిలో కల్లూరుతో పాటు మల్లిరెడ్డిపల్లి,బైరాపురం గ్రామాలున్నాయి. కల్లూరు రెవెన్యూ పంచాయితీ కింద నాయనిపల్లి పంచాయితీ కూడా ఉంది. ఈపంచాయితీ పరిధిలో నాయనిపల్లి, లక్కేపల్లి, ఉప్పరపల్లి గ్రామాలు ఉన్నాయి. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వ నిధులు రెండు పంచాయితీలకు కలిసి కల్లూరు పంచాయితీ ఖాతాకు జమ అవుతాయి. ఆ నిధులు సర్పంచు డ్రా చేయలంటే తప్పనిసరిగా కార్యదర్శి వేలిముద్ర లేదా ఓటిపి గాని తెలియజేయాల్సి ఉంది. గత నెలలో కేంద్రప్రభుత్వం మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు కల్లూరు పంచాయితీఖాతాలోకి జమ అయ్యాయి. వీటిని ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా పంచాయితీ కార్యదర్శికి కూడా తెలియకుండా రూ.3.19 లక్షలు కల్లూరు సర్పంచు స్వాహా చేసినట్లు తెలుస్తోంది. విషయం ఆలస్యంగా తెలుసుకున్న సర్పంచ్ నిధులు మాయమవుడంతో లబోదిబో అన్నారు. 'పంచాయితీ నిధులు సరిచూసుకున్న పంచాయితీ కార్యదర్శి సబ్ ట్రెజరీకి పరుగులు తీశారు. తన ప్రమేయం లేకుండా సర్పంచు నిధులు డ్రా చేసినట్టు గుర్తించిన ఆయన 3 రోజులు క్రితం సంబంధిత ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు కూడ. మండల వ్యాప్తంగా రెండు మూడు పంచాయితీల సర్పంచ్లు కార్యదర్శిల ప్రమేయం లేకుండానే నిధులు డ్రా చేసినట్టు సమాచారం. ఈ విషయంపై పంచాయితీ కార్యాదర్శి నీ వివరణ కోరగా కల్లూరు రెవెన్యూ పంచాయితీలో నిధులు డ్రా చేసిన మాట వాస్తవమేనని, ఈవిషయంపై స్థానిక ఈఓఆర్డికి ఫిర్యాదు చేయడం జరిదిందన్నారు.

సర్పంచు కు నోటిసులు జారీ చేస్తాం..ఈవోఆర్డీ శివన్న

పంచాయితీలో నిధులు కార్యదర్శి అనుమతి లేకుండా ఎలాంటి పనులు చేయకుండా డ్రా చేసిన నిధులపై కార్యదర్శి ఫిర్యాదు మేరకు కల్లూరు సర్పంచుకు నోటీసులు జారీ చేస్తామని, నిధులు డ్రాపై విచారణ చేస్తామన్నారు.

సిలిండర్ కావాలంటే బుకింగ్ తప్పనిసరి

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలో ఉన్న హెచ్.పీ గ్యాస్ వినియోగదారులకు ప్రభుత్వం కొత్త నిబంధనలు విధించింది. గతంలో బుకింగ్ లేకపోయినా వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ అందించేవారు. తాజా నిబంధనల ప్రకారం ఈకేవైసీ లింక్ అయిన మొబైల్ నెంబర్ నుండి హెచ్.పి.గ్యాస్ నెంబర్‌కు బుకింగ్ చేసుకోవాలన్నారు. అనంతరం ఓటిపి నెంబర్ వస్తుంది. నెంబర్ ఆధారంగా గ్యాస్ నిర్వహికులకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తారు.

అప్పుడు అవసరమైన వినియోగదారులు ఒక రోజు ముందే మొబైల్ ఫోన్ నెంబర్ నుండి బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. ఆలా మొబైల్ నెంబర్ కు లింక్ లేని వారు దగ్గరలో ఉన్న గ్యాస్ ఆఫీస్ సిబ్బందిని సంప్రదించి మొబైల్ లింక్ చేసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు..హెచ్.పి గ్యాస్ వినియోగదారులు ఈవిషయాన్ని గమనించాలని కోరారు.

వరద బాధితుల సహాయార్థం బియ్యం సేకరణ

విశాలాంధ్ర-నల్లమాడ: విజయవాడలో వర్షపు నీటికి మునిగిన బాధితులకు శనివారం మండలంలోని చౌటకుంటపల్లి గ్రామానికి చెందిన మాజీ డీలర్ పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో బియ్యం 35 పాకెట్లు బియ్యం స్వీకరించ మన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి ఇన్చార్జ్ పల్లె రఘునాథ రెడ్డి ఆదేశాల మేరకు నిత్యావసర వస్తువులతో పాటు డబ్బులు, దుస్తులు సహాయం చేయాలని సూచించినట్లు తెలిపారు. వసూలు చేసిన నిత్యావసర వస్తువులు. వరద బాధితులను పంపే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సుధాకర్, సెమిల్, మనోహర్, సుధాకర్, అంజినేయులు, శ్రీరాములు, రమణప్ప తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకెళ్లి వస్తువుల సేకరణ

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక పార్టీ మండల ఇన్చార్జ్ గోపీనాథ్ త్రిపుర రిసార్ట్ అధ్వర్యంలో వరద బాధితుల కోసం మూడో రోజు ఆల్విన్ కాలనీ,వడ్రాల పేట, వీధుల్లో నిత్యవసర వస్తువులు సేకరించారు. దళిత సంఘ నాయకుడు ఎమ్ ఎస్ మూర్తి ఇవ్వగా స్వీకరించడం జరిగింది,ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి రామకృష్ణ. అసెంబ్లీ కో కన్వీనర్ ఎం రవి హనుమంతు యాదవ్ మధుసూదన్ సూర్యనారాయణ హరీష్ మురళి ముత్యాలమ్మ సుభద్రమ్మ మమత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ సంబంధం తోనే హత్య ?

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులో రెండు రోజుల కిందట బేల్దారి గంగాధర్ హత్యకు గురి అయ్యారు. అక్రమ సంబంధం తోనే హత్య చేసినట్టు తెలిసింది. కొత్తచెరువులోని ఓ హెూటల్లో పని చేస్తున్న మహిళతో మూడేళ్లుగా ఆయన వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. అధిక మద్యానికి బానిస కావడంతో ఆమెను వేధింపులకు గురిచేస్తుండడంతో ఆమె అవమానంగా భావించి ఈయనను ఎలాగైనా అంతమొందించాలని వారి బంధువులతో కలిసి బుధవారం రాత్రి తహసీల్దార్ కార్యాలయం వెనుక బాగంలోని ఇటికల బట్టీ వద్ద అతన్ని బండరాళ్లతో కొట్టి హత్యకు పాల్పడ్డారు. ఆమహిళను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన వారు పరారీలో ఉన్నట్టు తెలిసింది.

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం విధులో ఉన్న అనంతపురం జిల్లా ఏ.ఆర్. కానిస్టేబుల్‌చంద్ర నాయక్ (ఏఆర్ పీసీ 3570) గుండెనొప్పితో మృతి చెందారు. మృత దేహానికి శనివారం బుక్కపట్నం మండలం గరుగుతాండాలో ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. గరుగుతాండకి చెందిన ఇతను 2003లో ఏపీఎస్పి కానిస్టేబుల్‌గా పోలీస్ విభాగంలో చేరారు. ఏపీఎస్పీ కానిస్టేబుల్ నుండి ఏఆర్ కానిస్టేబుల్‌గా చేరారు. మృతుడికి భార్య అరుణ, కూతుళ్లు అంజలి, నందినిలు ఉన్నారు. స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో ముదిగుబ్బ సీఐ శ్యామరావు, పట్నం ఎస్ఐ నరసింహులు, పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యకుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ, ఆనంద్, సిబ్బంది , బంధువులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో కార్మికుల ర్యాలీ

విశాలాంధ్ర-తలుపుల: మండల కేంద్రంలో శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతహి సేవ 2024లో భాగంగా తలుపుల గ్రామపంచాయతీ కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో, మండల స్థాయి అధికారులు, తలుపుల మేజర్ పంచాయతీ కార్యదర్శితో పాటు పంచాయతీ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, అంగన్వాడి వర్కర్స్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా ప్రజలకు స్వచ్ఛత లాభాల గురించి అవగాహన కల్పించారు.

సొంత విభాగానికి విలీనం చేయడం హర్షణీయం

విశాలాంధ్ర-ధర్మవరం: రెండు భాగాలుగా చీలిన ఎక్సైజ్ డిపార్ట్మెంటును స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో నుండి సొంత డిపార్ట్మెంట్ అయిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో విలీనం చేసిన మా డిపార్ట్మెంటునుకు ఒకటిగా చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్రలకు ఎక్సైజ్ సీఐ గురుప్రసాద్, సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇకనుంచి మా ప్రభుత్వ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ప్రభుత్వ ఉద్యోగులు మరింత ఉత్సాహంతో, అకుంఠిత దీక్షతో విధులు నిర్వర్తిస్తారని తెలిపారు.

ఆలిండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా కార్యదర్శిగా..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ధర్మవరం పట్టణానికి చెందిన నవీన్ కుమార్‌ను ఆలిండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిగిందని రాష్ట్ర సభ్యులు నిరంజన్ యాదవ్ ద్వారా నియమింపబడ్డారు. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులుగా బీరే శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి పల్లా నవీన్ గా నన్ను కూడా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని, ప్రతి మండలంలోనూ యూనియన్ విద్యార్థి సంఘాన్ని బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. తనను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు



విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక సిద్దయ్యగుట్టలో శ్రీకృష్ణ, తిక్క నారాయణ స్వామి ఆశ్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ బ్రహ్మారెడ్డి కుమార్తె బ్రాహ్మిణి రెడ్డి పుట్టినరోజును ఆశ్రమంలో దంపతులు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని అనాథలకు అన్నదానమును తమ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కుటుంబంలో జరిగే శుభకార్యాలు ఇలా నిర్వహించుకుంటే మానవతా విలువలు పెరిగే అవకాశం ఉన్నాయని, చక్కటి సంతృప్తి, ఆనందం కలుగుతుందని తెలిపారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు సబ్ జైలర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంట్ సభ్యులను సన్మానించిన ఆర్యవైశ్యులు



విశాలాంధ్ర-పెనుకొండ:హిందూపురం పార్లమెంటు సభ్యుడి కార్యాలయంలో శనివారం పెనుకొండ ఆర్య వైశ్య సంఘ సభ్యులు పార్లమెంటు సభ్యులు బి.కె. పార్థసారథిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు సుధాకర్ గుప్తా, ఆర్య వైశ్య నాయకులు రాజన్న, శ్రీరాములు, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 15,సెప్టెంబరు 2024

విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్న తాగునీటి సరఫరా కార్మికులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ఆర్డబ్ల్యూఎస్ పరిధిలోని సి పిడబ్ల్యూఎస్ స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్టు తాగునీటి సరఫరా కార్మికులకు అందాల్సిన 9 నెలలు పెండింగ్ జీతాలు అలాగే 25 నెలలకు సంబంధించి ఈపీఎస్ రికవరీ చేసిన మొత్తాలను చెల్లించడంలో జాప్యం చేస్తున్నందుకు నిరసనగా శనివారం కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమకు రావలసిన బకాయిలు ఈనెల 13వ తేదీ లోపు చెల్లించకపోతే 14వ తేదీ నుంచి విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొంటామని సంబంధిత శాఖ అధికారులకు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినప్పటికీ అధికారులు స్పందించలేదని అందుకే విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. 24 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నప్పటికీ తమకు కనీస వేతనం మరియు నెలనెలా జీతాలు కూడా ఇవ్వడం లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు ఈఎస్ఐ(ప్రమాద బీమా) కూడా కట్టలేదని తెలిపారు.పెరిగిన నిత్యవసర ధరలను దృష్టిలో ఉంచుకొని కార్మికులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్మికులందరూ కూడా అద్దె ఇల్లులో నివసిస్తున్నారని పిల్లల చదువులు, కరెంటు బిల్లులు తదితర అనేక ఆర్థిక సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నామని జిల్లా ఉన్నత స్థాయి అధికారులు వెంటనే స్పందించాలన్నారు షెడ్యూల్లో ఉన్న రేటు ప్రకారం ప్రతినెల 1వ తేదీని జీతాలు మంజూరు చేయాలని అలాగే ఈపీఎస్ కూడా కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక యూనియన్ నాయకులు మల్లికార్జున, రామాంజనేయులు, రాజశేఖర్, సాదిక్, శ్రీనివాసులు, ఉమాపతి, పెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ముద్దాయిలు అరెస్టు

విశాలాంధ్ర-తాడిపత్రి: రెండు రోజుల కిందట కమ్మవారి వీధిలో జరిగిన హత్య కేసులో ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు డిఎస్పి జనార్ధ నాయుడు చెప్పారు. పట్టణ పోలీస్ స్టేషన్లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పడమటిగేరికి చెందిన షేక్ మితాయగర్ నూరుల్లా కమ్మవారి వీధికి చెందిన ఆమెతో అక్రమ సంబంధం కలిగి వున్నాడనే అనుమానంతో హతుడు నురుల్లా మోటార్ సైకిల్పై కమ్మవారి వీధిలో పోతుండగా ముద్దాయిలు ముగ్గురు మోటార్ సైకిల్ ను ఆపి నురుల్లాను అక్కడే వున్న నల్ల బండలతో కొట్టి చంపారు. నిందుతులు హత్య స్థలం నుండి పారిపోయి తప్పించుకొని తిరుగుతూ శివాలయంగుడి దగ్గర శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కమ్మవారి వీధికి చెందిన గిడ్డ మొహిద్దిన్ నజీర్ భాష వయసు 30 సంవత్సరాలు తండ్రి లేట్ హాజీవలీ, ముజావర్ జాఫర్ వలి వయసు 55 సంవత్సరాలు తండ్రి లేట్ వక్రుద్దీన్, పడమటి గేరికి చెందిన ముజావర్ మౌలాలి వయసు 30 సంవత్సరాలు తండ్రి ముజావర్ జాఫర్ వలిలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు చెప్పారు.

మలేరియా,డెంగ్యూ పై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-యాడికి: డిస్టిక్ మలేరియా ఆఫీసర్ అదేశాల మేరకు యాడికి మండల కేంద్రంలోని కమ్మ వీధిలో ఉన్న ప్రజలకు తాడపత్రి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు మలేరియా , డెంగ్యూ పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి తొట్లలో ఉన్నటువంటి లార్వాలను గ్రహించి నీటితోట్లను శుభ్రపరచుకోవాలన్నారు.అదేవిధంగా పరిసర ప్రాంతంలో అబిట్ స్ప్రే చేయడం ,ప్రతి శుక్రవారం నీటితోట్లలను ఖాళీ చేసి ఎండకు ఆరబెట్టి తర్వాత నీరు నింపుకోవాలనని ప్రజలకు సూచించారు.ఇంటింటి సర్వే లో భాగంగా 20 మందికి డీటీ మలేరియా కిట్ల ద్వారా రక్తం సేకరించి పరీక్ష చేయగా అందరికి నెగిటివ్ రావడం జరిగిందన్నారు.అనంతరం అంగన్వాడి సెంటర్ ను సందర్శించి చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జుబేదా, పీహెచ్ఎన్ వెంకటలక్ష్మి ,సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడు , ఏఎన్ఎం మరియమ్మ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీయూ లో కొత్త అడ్మిషన్ల సందడి

విశాలాంధ్ర-అనంతపురం: 2024-25 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్లు జోరుగా జరుగుతున్నాయి. వివిధ కోర్సులలో కొత్తగా చేరుతున్న విద్యార్థుల రిజిస్ట్రేషన్లతో వర్సిటీలో సందడి నెలకొంది. గత రెండు రోజుల్లో 700 కంటే ఎక్కువ మంది విద్యార్థులు విశ్వవిద్యాలయం అందిస్తున్న 24 ప్రోగ్రామ్లలో నమోదు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది చెరబోతున్నారు. ఉపకులపతి, ఆచార్య ఎస్. ఏ. కోరి ఈ సంవత్సరం నమోదు చేసుకున్న విద్యార్థుల సంఖ్య, విద్యార్థుల నాణ్యతపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. కొత్త విద్యార్థులను నమోదు చేయడంలో విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు, సిబ్బందికి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు సహాయం చేసారు. అధ్యాపకులు విద్యార్థుల దరఖాస్తులను పరిశీలించి వివిధ కోర్సులలోకి ప్రవేశాన్ని కల్పించారు. హాస్టల్ కమిటీ సభ్యులు వచ్చే విద్యార్థులకు గదులు కేటాయించారు. చాలా మంది తల్లిదండ్రులు, బంధువులు విద్యార్థులతో కలిసి వారు వారికి కేటాయించిన గదుల్లో ఉండడానికి సహకరించారు. విద్యార్థులు వర్సిటీలో ఉండే సదుపాయాల గురించి తెలుసుకున్నారు. దేశంలోని 23 రాష్ట్రాల నుంచి విద్యార్థులు వచ్చి రికార్డు సృష్టించారు. ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం నుండి స్నాతక విద్య పూర్తి చేసి పంజాబ్కు చెందిన ఒక విద్యార్థి కూడా సి యూ ఏ పి లో పీజీ ప్రోగ్రామ్లో చేరాడు. విద్యార్థి హితిక్ సోఫాత్ మాట్లాడుతూ, "నేను సి యూ ఏ పి లో పొలిటికల్ సైన్స్ ప్రోగ్రామ్లో చేరినందుకు సంతోషంగా ఉంది. అధ్యాపకుల నాణ్యతతో పాటు పాఠ్య ప్రణాళిక ఆకర్షణీయంగా ఉంది" అంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం విద్యార్థులు కొన్ని రాష్ట్రాల నుండి మాత్రమే కాకుండా, న్యూఢిల్లీ, కోల్కతా మరియు ముంబై వంటి మెట్రో నగరాల నుండి కూడా వచ్చారు. సి యూ ఏ పి ఈ సంవత్సరం అండమాన్ మరియు నికోబార్ దీవుల నుండి కూడా విద్యార్థులను ఆకర్షించింది. జంతులూరు, అనంతపురంలోని సి యూ ఏ పి కొత్త క్యాంపస్లో సెప్టెంబరు 17వ తేదీ మంగళవారం నుండి తాజా బ్యాచ్కి తరగతులు ప్రారంభమవుతున్నాయి.

16న ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కోనరోడ్డు సమీపంలోని స్టార్ హాస్పిటల్ యాజమాన్య ఆధ్వర్యంలో మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆస్పత్రి వారి సహకారంతో ఈనెల 16న ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు స్టార్ హాస్పిటల్ యాజమాన్యం ,నాగేంద్ర, దాదుభాష, వైద్యురాలు రాజేశ్వరిరెడ్డి శనివారం తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గుండెకు సంబంధించి వైద్య పరీక్షలు ఉచితంగా చెసి రోగులకు తగు సలహాలు సూచనలు తెలియజేస్తారన్నారు.ఈ అవకాశాన్ని యాడికి చుట్టుపక్కల అనంత ప్రజలు యాడికి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అసత్య కథనాలు తగదు

విశాలాంధ్ర-గుత్తి: అసత్య కథనాలు తగవని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.కే.చౌదరి హెచ్చరించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఎం.కే.చౌదరి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్ ఎమ్మెల్యే సోదరులపై అసత్య కథనాలు రాసిన ఓ పత్రికపై వాళ్ళ విరుచుకుపడ్డారు. అవన్నీ అవాస్తవాలని ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితులో లేరని ఇప్పుడైనా నిజమైన కథనాలు రాయాలని లేకుంటే భవిష్యత్తులో తగు చర్యలు చేపడతామని తెలిపారు.

ఏచూరి సీతారాం సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-నల్లమాడ: ఏచూరి సీతారాం సేవలు మరువలేనివని సీఐటియూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోకన్వీనర్ రంగమ్మ లు పేర్కొన్నారు. శనివారం బస్టాండ్ కూడలిలో ఏచూరి సీతారాం చిత్రపటానికి పలమాలలు వేసీ ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా సిఐటీయు జిల్లా నాయకులుతో పాటు రంగమ్మ, కో-కన్వీనర్ వెంకటేష్, సీపీఎం మండల కార్యదర్శి గోవిందులు మాట్లాడుతూ 1974 సంవత్సరం నుండి విద్యార్థి సమస్యలపై రాజీలేని పోరాటం చేసి జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో
అనేక సమస్యలైన రైతులు, కార్మికులు, ఉద్యోగం, ధరలు తదితర సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసినట్లు తెలిపారు.

బీజేపీ శక్తి కేంద్ర సభ్యత్వ నమోదు అభియాన్ ఇన్చార్జిల సమావేశం

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం బిజెపి శక్తీ కేంద్ర సభ్యత్వ నమోదు అభియాన్ ఇన్చార్జిల సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు గుత్తి పట్టణం అనంతపురం రోడ్డు పక్కనే ఉన్న విరుపాక్షి రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి సూచన మేరకు జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన సభ్యత్వనమోదు అభియాన్. శక్తి కేంద్ర ప్రముఖుల సమావేశమునకు పాల్గొని ముఖ్య అతిథి రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్ జీ రాష్ట్ర సంఘటన మంత్రి,రాయలసీమ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సావిత్రి జిల్లా ఇంచార్జ్ లక్ష్మి నారాయణరెడ్డి సభ్యత్వ నమోదు అభియాన్ గురించి దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని ఈనెల మొదట ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభ్యత్వం స్వీకరించి ప్రారంభించారు .రాష్ట్రంలో ఈ నెల 3న రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి సభ్యత్వాన్ని స్వీకరించి రాష్ట్రంలో ప్రారంభించిన విషయం అందరికీ తెలిసినదే ఈ సభ్యత్వం ఆంధ్రప్రదేశ్ లో కోటి మంది సభ్యులను చేర్చే లక్ష్యంతో ప్రారంభించనున్నారు .ప్రస్తుతం 18 రూ.కోట్లతో ప్రపంచంలోనే ఏకైక పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వం స్వీకరించిన విషయం మనకు అందరికీ తెలిసినదే ఆ సభ్యత్వాన్ని మరో 10 రూ.కోట్లకు పెంచాలని ఉద్దేశంతో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నూతనముగా పార్ట చేరుతున్న వారికి, పార్టీలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వ అభియాన్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు తెగదొడ్డి తిమ్మారెడ్డి, కాపు రామచంద్ర రెడ్డి, చిరంజీవి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షులు బలక నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షులు మూలింటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర-అగళి: వాల్మీకి బోయ కులస్తులను ఎస్ టి జాబితా లోకి చేర్చాలని కేంద్ర మంత్రికి మడకశిర నియోజకవర్గ వాల్మీకి కులస్తులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్, ఐదు మండలాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కర్ణాటక రాష్ట్రం బెంగళూరు పట్టణంలోని శేషాద్రిపురం జెడిఎస్ పార్టీ కార్యాలయంలో కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుతం ఉక్కు భారీ పరిశ్రమల శాఖమంత్రి హెచ్.డి. కుమార్ స్వామిని కలిసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కుంచిటీగాఒక్కలిగా సాదర లింగాయత కులస్తుల్ని ఓబీసీలో చేర్చాలని , వాల్మీకి కులస్తుల్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని మడకశిర నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని వినతిపత్రం మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా కేంద్రమంత్రి కుమార్ స్వామి ని కలిసేందుకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామికి, జడ్పీటీసీ ఉమేష్ కి వాల్మీకి బోయ సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు మోహన్, రామక్రిష్ణ, తిప్పేస్వామి, ఉమాశంకర్, మంజునాథ్ తదితరులు ఉన్నారు.

బడుగు బలహీన వర్గాల పిల్లల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

విశాలాంధ్ర-బుక్కపట్నం: బడుగు, బలహీన వర్గాల పిల్లల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బీసీ వెల్ఫేర్ స్కూల్స్ను ప్రారంభించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికి దక్కుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, మాజీ మంత్రి పల్లె రఘునాథ్రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిపూలే స్కూలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డ్స్, వంటగది పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో 105 వెనుకబడిన స్కూల్స్ ప్రారంభించిందని , బడుగు బలహీన వర్గాల పిల్లలను దృష్టిలో ఉంచుకొని కార్పొరేట్ స్కూల్స్ కు దీటుగా విద్యను అందించాలని ఉద్దేశంతోనే వెనుకబడిన స్కూల్స్ ను ప్రారంభించిందని తెలిపారు. వైసిపి హయాంలో స్కూల్స్ ను నిర్వీర్యం చేశాయని అన్ని రంగాల్లోనూ వైసిపి ప్రభుత్వం కకిస్తాదింపులు సాధించిందని తెలిపారు. అనంతరం మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలను రాణించాలని , చదువులలో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. స్కూల్ నందు వసతులు లేకపోవడంతో మన సొంత నిధులు 50 వేల రూపాయలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేందర్రెడ్డి, ప్రిన్సిపాల్ రమాదేవి, కో కన్వీనర్ సాగర్, ఈ,ఈ రమణారెడ్డి, నాయకులు సామకోటి ఆదినారాయణ, మాజీసర్పంచ్ సాకే యశోద, పెద్దరాసు సుబ్రహ్మణ్యం, గంగాధర్, మైనార్టీ నాయకుడు సాదక్ వలి, బాలు, వెంకట రాముడు, పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజీ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కార వేదిక-జూనియర్ సివిల్ జడ్జి రాకేష్

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం చూపుతుందని పుట్టపర్తి జూనియర్ జడ్జి కె .రాకేష్ పిలుపునిచ్చారు. శనివారం పుట్టపర్తి కోర్టు నందు జూనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఐ పి సి 7 కేసులు, సిసీలు 49, ఏమ్ సి 1 బాంక్ రుణాలకు సంబందించిన పి ఎల్ సి 19 కేసులలో కేసులతో కలుపుకొని 76 కేసులు లోక్ అదాలత్లో పరిష్కరించబడ్డాయి. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కె రాకేష్ మాట్లాడుతూ రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కార వేదికగా అభివర్ణించారు. కేవలం చిన్న పాటి తగాదాలు మనస్పర్థలు మూలంగా పట్టింపులకు పోయి కేసులు నమోదుచేసుకొని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోకుండా కక్షిదారుల మధ్య రాజీ కుదర్చడం ద్వారా కేసులకు పరిష్కారం చూపుతున్నామన్నారు. తద్వార కక్షి దారుల మధ్య సత్సంబంధాలు ఏర్పడి గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పదానికి దోహదం కలుగుతుందన్నారు.పెండింగ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరగడం తో కోర్టులకు పనిభారం అధికమవుతోందన్నారు. ఈ క్రమం లో లోక్ అదాలత్ ద్వారా ఉభయపక్షాల మధ్య సయోధ్య తో రాజీకాదగ్గ కేసులకు పరిష్కారం చూపి అవార్డు కాపీ అందజేస్తున్నామన్నారు . ఇరు వర్గాలను. లోక్ అదాలత్ లో విచారించి దోషాలను వారికి వివరించి భవిష్యత్తులో పునరావృత్తం కారాదని హెచ్చరికలు సైతం జారీ చేస్తుండడంతో వారి లో నేర స్వభావాన్ని తగ్గించేందుకు కూడా లోక్ అదాలత్ లు దోహదపడుతున్నాయని వివరించారు. లోక్ అదాలత్ లో సత్వర న్యాయం జరుగుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి రాకేష్ పిలుపునిచ్చారు. యీ సందర్భంగా బ్యాంక్ రుణాలకు సంభందించి ప్రి లిటిగేషన్ 19 కేసులలో 5.58 లక్షల మొత్తానికి వన్ టైం సెటల్మెంట్ పరిష్కారం తో రైతులు రుణవిముక్తులయ్యారని వివరించారు. సి సి కేసులలో చలానా కింద 52200 జమకాబడిందన్నారు. కింద ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి న్యాయవాదులు నిడిమామిడి శ్రీనివాసులు లెక్కల యదుభూషన్ ఇందిర చల్లా చంద్రశేఖర్. మౌనిక రాజగోపాల్ క్రిమినల్ క్లర్క్ మంజునాథ్ ఎమ్ ఎల్ టి సి లక్ష్మే నాయక్ సివిల్ క్లర్క్ అశ్వర్థనారాయణ కోర్టు కానిస్టేబుల్స్ వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం బియ్యం సేకరణ

విశాలాంధ్ర-నల్లమాడ: విజయవాడలో వర్షపు నీటికి మునిగిన బాధితులకు శనివారం మండలంలోని చౌట కుంటపల్లి గ్రామానికి చెందిన మాజీ డీలర్ పద్మ నాథరెడ్డి ఆధ్వర్యంలో బియ్యం 35 పాకెట్లు బియ్యం స్వీకరించమన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి ఇన్చార్జ్ పల్లె రఘునాథ రెడ్డి ఆదేశాల మేరకు నిత్యావసర వస్తువులతో పాటు డబ్బులు, దుస్తులు సహాయం చేయాలని సూచించినట్లు తెలిపారు. వసూలు చేసిన నిత్యావసర వస్తువులు. వరద బాధితులను పంపే విధంగా చర్యలు చేపదుతున్నట్లు తెలిపారు. సుధాకర్, సెమిల్, మనోహ ర్, సుధాకర్, అంజినేయులు, శ్రీరాములు, రమణప్ప తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకెళ్లి వస్తువుల సేకరణ

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక పార్టీ మండల ఇన్చార్జ్ గోపీనాథ్ త్రిపుర రిసార్ట్ అధ్వర్యంలో వరద బాధితుల కోసం మూడో రోజు ఆల్విన్ కాలనీ,వజ్రాల పేట, వీధుల్లో నిత్యవసర వస్తువులు సేకరించారు. దళిత సంఘ నాయకుడు ఎమ్ ఎస్ మూర్తి ఇవ్వగా స్వీకరించడం జరిగింది,ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి రామకృష్ణ. అసెంబ్లీ కో కన్వీనర్ ఎం రవి హనుమంతు యాదవ్ మధుసూదన్ సూర్యనారాయణ హరీష్ మురళి ముత్యాలమ్మ సుభద్రమ్మ మమత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ లో 115 కేసులు పరిష్కారం-అదనపు జిల్లా జడ్జి శైలజ

విశాలాంధ్ర-హిందూపురం: ఇరువర్గాలు రాజీ కావడం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. శనివారం ఇంచార్జ్ లోక్ అదాలత్ మెజిస్ట్రేట్ బుజ్జప్పతో కలిసి జాతీయ మెగా లోక్ అదాలత్ ను ఏ డీజే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న కేసులను రాజీమార్గంతో పరిష్కరించుకోవడం వల్ల ఇరువర్గాలకు వ్యయప్రయాసాలు తగ్గుతాయిని తెలిపారు. అదేవిధంగా కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి ఆర్థికంగా చితికి పోవద్దని, ఇరు వర్గాలు కలిసి చర్చించుకుని న్యాయస్థానం ముందుకు వస్తే ఉచితంగా కేసులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రెండు బెంచ్ లను ఏర్పాటు చేసి 115 కేసులను పరిష్కరించారు. ఇందులో 15 ఐపిసి కేసులు ఉండగా, 12 భూ తగాదా కేసులను పరిష్కరించి కక్షిదారులకు 38,71,000 రూపాయలు ప్రయోజనం కలిగించారు. అదేవిధంగా 11 అక్రమ ఇసుక రవాణా కేసులను పరిష్కరించి రూ. 36 వేలు రూపాయలుఅపరాధ రుసుం విధించారు. దీనికి తోడు మూడు ఎక్సైజ్ కేసులు పరిష్కరించి, 14,375 రూపాయలు జరిమానా విధించగా 54 ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించి, 21,24,500 రూపాయలు సంబంధిత బ్యాంకులు, కంపెనీలకు చెల్లింప చేశారు. 20 చిన్నపాటి తగాదాలు, కేసులను పరిష్కరించి 5600 రూపాయలు అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా పలు కేసులకు సంబంధించి న్యాయమూర్తులు శైలజ, బుజ్జప్పలు వేణు వెంటనే కక్షిదారులకు అవార్డు ప్రతులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎస్.బి.ఐ. రీజినల్ మేనేజర్ శశిధర్, ఏ జి పి శ్రీనివాసరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు సిద్దు, కళావతి, సంతోషి కుమారి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ఏపీపీలు నగేష్ , సుహాసిని, న్యాయవాదులు సత్యనారాయణ, పీవీ శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, డి. నాగరాజు, కృష్ణమూర్తి, సతీష్, ఈశ్వరప్ప, లోక్ అదాలత్ సిబ్బంది శారద, హేమావతి తదితరులు